క్లుప్తంగా

కష్టపడితేనే బంగారు భవిష్యత్



మాట్లాడుతున్న తహసీల్దార్ చరణ్‌సింగ్

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్ లభిస్తుందని తహసీల్దార్ చరణ్‌సింగ్, పేట సర్పంచ్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇంటర్మీడియెట్ కీలక దశ అన్నారు. ఇక్కడ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించి, భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అవినీష్‌రెడ్డి, ఆర్‌ఐ ప్రభాకర్, హెచ్‌ఎం విఠల్, లెక్చరర్లు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం నర్సాపూర్ పట్టణ కమిటీ ఏర్పాటు



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

నర్సాపూర్: పట్టణ మున్నూరుకాపు సంఘం కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సంగసాని నర్సింగ్‌రావు విలేకరులతో మాట్లాడుతూ... మున్నూరు కాపు పట్టణ ఉపాధ్యక్షులుగా సదానంద్, శ్రీనివాస్, అర్జున్, ప్రధాన కార్యదర్శిగా గణేశ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్, వెంకటేష్, కోశాధికారిగా వెంకటరమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని చెప్పారు. పట్టణ కమిటీ ఎన్నికల ప్రక్రియలో తమ సంఘం జిల్లా, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు శంకర్, సురేశ్, బాల్‌రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారని తెలిపారు. సంఘం కమిటీలో ఎన్నికైన ప్రతినిధులను సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

టేక్మాల్(మెదక్): ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్యురాలు షాలీని అన్నారు. మంగళవారం టేక్మాల్ ఆరోగ్య ఉపకేంద్రంలో విద్యార్థులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయానికి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని చెప్పారు. దీంతో పాటు గ్రామాల్లో కుష్టువ్యాధి సర్వే నిర్వహిస్తున్నామని, అనుమానిత వ్యక్తులు వైద్యపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

'కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం'



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో వైద్యసిబ్బంది మహిళా సంఘాలతో కలిసి కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరికైన స్పర్శలేని మచ్చలుంటే వైద్యసిబ్బందికి తెలియచేయాలన్నారు. కుష్టువ్యాధికి ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందన్నారు. వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలంలో సర్వే

నర్సాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆనుకొని ఉన్న స్థలాన్ని సంస్థ అధికారులు మంగళవారం సర్వే చేయించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో ఇన్‌చార్జ్ మేనేజర్ రవిచంద్ర మాట్లాడుతూ.. బస్టాండ్‌ను ఆనుకొని ఉన్న సంస్థ స్థలంలో కొందరు వ్యాపార డబ్బాలు ఏర్పాటు చేసి, కబ్జా చేశారని చెప్పారు. సర్వే చేయడంతో తమ సంస్థ భూమిలో 38 డబ్బాలు ఉన్నట్లు తేలిందన్నారు. వ్యాపారస్తులు ముందుకు వస్తే తమ సంస్థ భూమిలో దుకాణాలు నిర్మించి, ఇస్తామని చెప్పారు.

అంధత్వ నివారణే లక్ష్యం

జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత



మనోహరాబాద్(తూప్రాన్): కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): అంధత్వ నివారణే లక్ష్యంగా 'కంటి వెలుగు'ను నిర్వహిస్తున్నామని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత పేర్కొన్నారు. మంగళవారం జెడ్పీ చైర్‌పర్సన్ మండలంలోని గౌతోజీగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును అందరు వినియోగించుకోవాలన్నారు. అంతకుముందు గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీపీ పురం నవనీతరవి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పురం మహేశ్, వైద్యులు ఆనంద్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అరుంధతి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, బీఆర్‌ఎస్ నాయకులు ఆనంద్, శ్రీరాం, ఆంజనేయులు, నర్సింలు, కార్యదర్శి నందిని, పీహెచ్‌సీ సిబ్బంది, కంటి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వినోదరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చండూర్ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యురాలు శ్రీలక్ష్మి, కార్యదర్శి జితేందర్, సీసీ పురుషోత్తం, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): చండూర్‌లో..

కంటి వెలుగు సన్నద్ధత సమావేశం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామంలో కంటివెలుగు సన్నద్ధత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించి, కంటివెలుగుపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సాయి సింధు, హెల్త్‌సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్‌ఎం రాజ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి అనురాధ పాల్గొన్నారు.

జప్తిశివునూర్‌లో 'కమ్యూనిటీ కనెక్ట్'



జప్తిశివునూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధిని అందిస్తున్న దాతలు

చేగుంట(తూప్రాన్): నార్సింగి మండలంలోని జప్తి శివునూర్ గ్రామంలో రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్లలో నివసిస్తున్న వ్యక్తుల వివరాలు ఆధార్‌కార్డులను తనిఖీ చేశారు. ఎలాంటి పత్రాలు లేని 27 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో జీవనం సాగించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలని, ఆన్‌లైన్ మోసాల బారిన పడొద్దని తెలిపారు. యువత చదువుతో పాటు ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలని సూచించారు. గ్రామంలో కొత్తగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి నిధిని సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీఫ్‌తో పాటు చేగుంట, నార్సింగి, రామాయంపేట, చిన్నశంకరంపేట, నిజాంపేట మండలాలకు చెందిన ఎస్‌ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి



అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్డీఓ సాయిరాం

చేగుంట(తూప్రాన్): ఏడుపాయల జాతర కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని మెదక్ ఆర్డీఓ సాయిరాం అన్నారు. మంగళవారం ఏడుపాయలకు డీఎస్పీ సైదులుతో కలిసి వచ్చిన ఆర్డీఓ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ... జాతర కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులంతా పణాళిక ప్రకారం సమన్వయంతో పనిచేయాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సారా శ్రీనివాస్, తహసీల్దార్ మహేందర్, ఎస్‌ఐ విజయనారాయణ, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో బోనాల సందడి



బోనాల ఊరేగింపులో భక్తులు

రామాయంపేట(మెదక్): పట్టణంలో మంగళవారం ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఇంటి నుంచి ఆలయం వరకు పెద్ద ఎత్తున బోనాలను ఊరేగించి, అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్‌తో పాటు సంఘం అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్‌గౌడ్, ఆలయ అధ్యక్షుడు కన్నాపురం ఈశ్వర్‌గౌడ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అంబాజిపేట ఉప సర్పంచ్ రాజీనామా

చిన్నశంకరంపేట(మెదక్): సర్పంచ్ అవినీతిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అంబాజిపేట గ్రామ ఉప సర్పంచ్ సుంకరి మమత తన పదవికి రాజీనామా చేస్తూ డీపీఓ సాయిబాబాకు మంగళవారం రాజీనామా పత్రం అందించారు. గ్రామ వార్డు సభ్యులతో కలిసి డీపీఓ కార్యాలయంలో కలిశారు. సర్పంచ్ సాయిలు గ్రామ అభివృద్ధికి వినియోగించాల్సిన నిధులను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. పంచాయతీ కార్మికులను తొలగించి అపరిశుభ్రతకు కారణమవుతున్నా.. అధికారులు చర్యలు చేపట్టడంలేదని రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.



డీపీఓకు రాజీనామా పత్రం అందిస్తున్న మమత

ఐటీ పరికరాలపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ సంజయ్ దుబే

నర్సాపూర్ రూరల్: బీవీఆర్‌ఐటీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐటీ పరికరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీవీఆర్‌ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే మాట్లాడుతూ.. బీవీఆర్‌ఐటీ కళాశాలకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి బీవీఆర్‌ఐటీ కళాశాలకు ఐటీ ప్రాజెక్టు మంజూరు అయిందన్నారు. నిత్య జీవితంలో ఇంటర్నెట్ ఉపయోగంపై ఐటీపై విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపిరాజు, అశోక్ రెడ్డి, కళాశాల అధ్యాపక బందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త

చేగుంట(తూప్రాన్): మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో వేంకటేశ్వర ఆలయంలో స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ధర్మకర్త కృష్ణవేణి, కిషన్‌రావుల ఆధ్వర్యంలో కాల్యాణం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టోజిపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

బూరుగడ్డలో వైభవంగా మల్లన్న జాతర



ఒగ్గు కథ వింటున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని బూరుగడ్డలో మల్లన్న ఉత్సవాలు గొల్ల, కురుమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం మల్లన్న దేవుడి నాగవెళ్ళి, తదితర పూజలను ఒగ్గు అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి అంజమ్మనర్సింలు, ఉపసర్పంచ్ రేణుకశేఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి పట్టణ మాజీ ఉప సర్పంచ్ కర్రె వెంకటేశం తల్లి కిష్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఈ సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి, మల్లేశం, మండల ప్రెసిడెంట్ నర్సింహరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, సేవాదళ్ మండల అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, నాయకులు మైసయ్య, దుర్గాగౌడ్, కిష్టాగౌడ్, జీతయ్యగారి కృష్ణ, హన్మేష, పోతిరెడ్డి ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ వంటమనిషి పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ ఫాతిమా ఒక ప్రకటనలో తెలిపారు. ఏడవ తరగతి పాస్ అయి ఉండడంతో పాటు పెద్ద మొత్తంలో వంట చేసే అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు ఫిబ్రవరి ఏడవ తేదీలోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నేడు పిల్లుట్లలో ఎమ్మెల్యే పర్యటన

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు బుధవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వస్తున్నారని సర్పంచ్ పెద్దపులి రవి తెలిపారు. మనఊరు – మనబడి కార్యక్రమంలో భాగంగా పిల్లుట్ల ప్రాథమిక పాఠశాలలో 35 లక్షలతో అభివృద్ధి పనులు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఎమ్మెల్యే ద్వారా మన ఊరు – మన బడి ద్వారా చేసిన పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ లక్ష్మణ్



మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మణ్

రేగోడ్(మెదక్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మణ్ సూచించారు. మండల కేంద్రం రేగోడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులను ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి వంటి పథకాలు పేద ప్రజలకు వరమని తెలిపారు. 17 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఎంపీటీసీ గొల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ కృష్ణయాదవ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సుభాశ్, బీసీ సంఘం నాయకుడు గొల్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ, అసైన్డ్ భూములను కాపాడాలి



మాట్లాడుతున్న ఆంజనేయులుగౌడ్, నాయకులు

నర్సాపూర్: నర్సాపూర్‌లో ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ, అసైన్డ్ భూములు కాపాడాలని తెలంగాణ పీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ తహసీల్దార్ ఆంజనేయులును కోరారు. మంగళవారం పలువురు కాంగ్రెస్ నాయకులతో రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి ఆక్రమణల నుంచి భూములను కాపాడాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ పార్టీ తరఫున ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఆక్రమణలు అమ్మకాల నుంచి కాపాడాలని వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. పట్టణ పరిధిలోని పలు సర్వే నంబర్లలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని వివరించారు. కొందరు అధికార పార్టీ నాయకులు, భూ వ్యాపారులు ఆయా సర్వే నంబర్లలోని అసైన్డ్ భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి, అధిక ధరలకు అమ్ముతూ.. లాభాలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్‌కు వివరించిన అనంతరం అదనపు కలెక్టర్ రమేశ్‌కుమార్‌కు సైతం ఫోన్‌లో విషయం తెలుపగా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు సురేశ్ నాయక్, శ్రీశైలం యాదవ్, రిజ్వాన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరం



కౌడిపల్లి(నర్సాపూర్): టీకాలు వేస్తున్న దృశ్యం



తూప్రాన్: టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

తూప్రాన్: మండల పరిధిలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు నుంచి ఎనిమిది నెలల వయసున్న ఆడ దూడలకు బ్రూ సిల్లోసిస్ వ్యాధి నివారణకు టీకాలు వేశారు. పశువులకు ఎలాంటి వ్యాధులు ఉన్న ఉచితంగా టీకాలు, మందులు పంపిణీ చేస్తున్నామని, అందులో భాగంగానే ప్రతి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తూప్రాన్ మండల పశు వైద్యాధికారి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నెమహాదేవి, ఉప సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల స్వామి, పశు వైద్యాధికారులు, సిబ్బంది, గోపాలమిత్ర అశోక్, రైతులతో తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): లేగలు, దూడల్లో బ్రూసెల్లా (ఈసుడు రోగం) వ్యాధి నివారణ కోసం టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి రాజు తెలిపారు. మంగళవారం మండలంలోని రాయిలాపూర్, వెల్మకన్న, ముట్రాజ్‌పల్లి గ్రామాల్లో బ్రూసెల్లా వ్యాధి నివారణకు ఆడ లేగలు, దూడలకు పశువైద్యాధికారులు టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు నుండి ఎనిమిది నెలల వయసు ఉన్న ఆడ లేగలు, దూడలకు వ్యాధి సోకుతుందన్నారు. ఒకసారి టీకాలు వేస్తే జీవితంలో మళ్లీ ఈ వ్యాధి సోకదని తెలిపారు. పాడి రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, ప్రభుత్వం ఉచితంగా టీకాలు వేస్తుందని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీఓ కృష్ణకుమార్, ఎల్‌ఎస్‌ఏ వీరారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బగలాముఖి బాలాలయంలో పూజలు



శివ్వంపేట(నర్సాపూర్): పూజలు నిర్వహిస్తున్న పండితుడు



కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలోని బగలాముఖి బాలాలయంలో మంగళవారం బగలాముఖి ఉపాసకుడు, వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. బగలాముఖి అమ్మవారి శక్తిపీఠం ఆలయ పనులు పూర్తి అయినందున ఈ నెల 8, 9, 10 తేదీల్లో విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేణుకా మాత ఆలయంలో ..

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలోని రేణుకా మాత ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం పోసి, మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీపీ మేఘమాల, మంజుల, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేఖర్, గ్రామ సర్పంచ్ ఉమాదేవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొగిపురుగు నివారణకు చర్యలు



చేగుంట(తూప్రాన్): రైతులకు సూచనలు ఇస్తున్న ఏడీఏ వసంత సుగుణ



చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని కొర్విపల్లిలో ..

చిన్నశంకరంపేట(మెదక్): మొగిపురుగు నివారణకు రైతులు కృషి చేయాలని వ్యవసాయశాఖ అధికారి ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొర్విపల్లి గ్రామంలో పొలాలను పరిశీలించి, రైతులకు సూచనలు చేశారు. మొగిపురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 మి.లీటర్లు ఎకరం పొలంలో పిచికారీ చేయాలని తెలిపారు. ఫిప్రోనిల్ 5 శాతం 44 ఎంఎల్ ఎకరానికి పిచికారీ చేయాలని చెప్పారు. పంటల కోతకు యంత్రాలను వినియోగించడంతో పాటు వరికోత గడ్డి మురగక ముందే నాట్లు వేయడంతో మొగిపురుగు రోగం వస్తుందన్నారు. పంటను ఎప్పటికప్పుడు రైతులు గుర్తించి చీడపీడల నుంచి నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఏఈఓ శ్యామ్‌కుమార్, ఆర్‌ఎస్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బాలమల్లు, సర్పంచ్ పద్మామల్లేశ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్ ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ రామాయంపేట ఏడీఏ వసంతసుగుణ వరి పంటలను పరిశీలించి, కాండం తొలిచే పురుగును గుర్తించి రైతులకు నివారణ చర్యలను వివరించారు. 20 రోజుల వరిపంటకు కార్బోఫ్యూరోన్ మూడు కేజీల గుళికలను 10 కేజీల ఇసుకలో కలిపి చల్లుకోవాలని సూచించారు. 25 రోజులపై బడిన పంటలకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్, క్లోరన్ట్రనిలిప్రోల్ ద్రావణం పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్‌రెడ్డి, రైతులు కిష్టారెడ్డి, బాల్‌రాజ్, ఆనందం, సత్తయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.